# Open Presentation of the outcome of the 20-Day Workshop on Survey and GIS Mapping of Endangered Languages of Andhra Pradesh (Ramakuppam & Kuppam mandals)

తేది:03.04.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ద్రవిడియన్ అండ్ కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ శాఖ ఆధ్వర్యంలో డా.ఎమ్.సి.కేశవమూర్తి, డా.ఎమ్.ప్రసాద్‌నాయక్‌లు కోఆర్డినేటర్లుగా మార్చి 12 నుండి 31వ తేదీ వరకు వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్ ద్వారా అంతరించిపోతున్న భారతీయ భాషల యొక్క GIS Mapping కొరకు సర్వే నిర్వహించి 6 అంతరిచిపోతున్న భాషలను గుర్తించడం జరిగింది. మొదటగా చిత్తూరు జిల్లాలోని రామకుప్పం, కుప్పం మండలాలలోని భాషలను గుర్తించడం మొదలు పెట్టారు. అందులో తెలుగు, తమిళం, కన్నడం, ఉర్దూ లాంటి లిపి వున్న భాషలు కాకుండా సుగాలి, దొమ్మర, యానాది, వాగ్రిబోలి, ఎరుకల మరియు కురుబ భాషలను గుర్తించి వాటి GIS Mapping చేసి మా శాఖ వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో అందుబాటులో పెట్టాము. దీని ద్వారా ఆ భాషా ప్రాంతాలను గుర్తించడం జరిగింది. అంతేగాక అంతరించిపోతున్న స్థాయిలను గుర్తించడమే కాక వాటి రోజువారి పదజాలం కూడా సేకరించడం జరిగింది.

ఈ రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు వర్శిటీ ఎమెనో భవనంలో ఉపాధ్యక్షులు ఆచార్య యెడ్ల సుధాకర్ గారి సమక్షంలో వర్క్‌షాప్ నందు సేకరించిన నమూనాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న పరిశోధక విద్యార్థులు 7 మందికి ఉపాధ్యక్షులు ప్రశంశాపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.








<u>Link for the Workshop</u>

http://dravidianuniversity.ac.in/CPeDL_2019/index.html